ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 04.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో దాడుల్లో ఫిబ్రవరి 28 నుంచి వెయ్యి మందికి పైగా పౌరులు మరణించారని అమెరికాలోని మానవ హక్కుల వార్తా సంస్థ తెలియచేసింది. ఈరోజు కూడా దాడులు కొనసాగడంతో ఆ ప్రాంతంలో భారత రాయబార కార్యాలయాల్లో అత్యవసర హెల్ప్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నారు.
2. మన దేశంలో పర్యటిస్తున్న ఫిన్ లాండ్ ప్రధానమంత్రి అలెగ్జాండర్ స్టబ్ రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో చర్చలు జరుపుతారు.
3. రానున్న రెండు, మూడు రోజుల్లో దేశంలో అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పేరుగుతాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది.
4. ICC T20 వరల్డ్ కప్ క్రికెట్ లో మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ కోలకతా లోని ఈడెన్ గార్డెన్స్ లో సౌతాఫ్రికా, న్యూజీలాండ్ జట్ల మధ్య కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ ఫిల్డింగ్ చేస్తోంది.

**REV EVE. WEST ASIA CONFLICT (ROUND UP)**:

పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ఇరాన్ పాలక యంత్రాంగానికి చెందిన టెహ్రాన్‌లోని బసీజ్ అంతర్గత భదుతా కమాండ్ కేంద్రాలపై ఇజ్రాయెల్ వరుస దాడులు నిర్వహించింది. ఇరాన్ అంతటా నియంత్రణను కొనసాగించడానికి ఈ కమాండ్ కేంద్రాలను ఉపయోగిస్తున్నారని ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది. వీటితో పాటు ఇరాన్ క్షిపణి లాంచర్లు ఇతర వ్యవస్థలపై కూడా ఇజ్రాయెల్ రక్షణ దళం దాడులు చేసింది. వైమానిక దాడులను అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ సైనికులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ వైమానిక దళం ప్రకటించింది. మరోవైపు, ఇరాన్ అత్యుత్తమ నాయకుడు ఖమేనీ సంతాప సభను వాయిదా వేసినట్లు ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రకటించింది. ఫిబ్రవరి 28 నుండి ఇప్పటివరకు

ఇరాన్‌లో 1,097 మంది పౌరులు మరణించినట్లు మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ తెలిపింది. ఇటు బీరూట్‌లో హిజ్బుల్లా మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్‌గా ఎవరు ఎన్నికైనా వారిని లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. నిన్న ఇజ్రాయెల్ దళాలు దేశ అత్యున్నత నాయకుడిని ఎన్నుకునే అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్‌కు సంబంధించిన భవనంపై దాడి చేశాయి. యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాట్లాడుతూ... ఇరాన్ ఎదురుదాడి చేసే సామర్థ్యం వేగంగా తగ్గుతోందని అన్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా 100 గంటల కంటే తక్కువ సమయంలోనే అమెరికా దాదాపు 2 వేల లక్ష్యాల పైనా 2 వేలకు పైగా మందుగుండు సామగ్రితో దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వందలాది బాలిస్టిక్ క్షిపణులు, లాంచర్లు, డ్రోన్లు నాశనం చేశామని ఆయన వెల్లడించారు. అయితే, కువైట్‌లోని షువైబా నౌకాశ్రయం వద్ద జరిగిన అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ దాడిలో ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీకి మద్దతు ఇస్తున్న నలుగురు అమెరికా రిజర్వ్ సైనికులు మరణించారని యూఎస్ యుద్ధ విభాగం ప్రకటించింది. సైప్రస్‌పై దాడుల నేపథ్యంలో బ్రిటన్ ఫ్రాన్స్ తమ యుద్ధనౌకలను వైమానిక రక్షణ వ్యవస్థలను అక్కడ మోహరిస్తున్నాయి. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, సైప్రస్ భద్రతకు అక్కడ ఉన్న బ్రిటిష్ సైనిక సిబ్బందిని కాపాడేందుకు తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కూడా తమ యుద్ధ విమాన వాహక నౌక చార్లెస్ డి గల్లెను మధ్యధరా సముద్రానికి తరలించాలని ఆదేశించారు. మరోపక్క, ఇరాన్ అణుబాంబును తయారు చేస్తున్నట్లు ఎటువంటి ఆధారాలు లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రోసీ తెలిపారు. అయితే ఇరాన్ వద్ద ఉన్న భారీ యురేనియం నిల్వల పైన తనిఖీలకు నిరాకరించడం ఆందోళన కలిగిస్తోందని ఆయన చెప్పారు. పశ్చిమ ఆసియా గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. అదనంగా, ఆ ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయాలు భద్రతా చర్యలు తరలింపు ప్రక్రియలను సమన్వయం చేయడానికి 24x7 అత్యవసర హెల్ప్‌లైన్లను ఏర్పాటును కూడా చేశాయి.

NSD

**SRI LANKA’S SOUTHERN COAST**

శ్రీలంకలోని గాలే తీరానికి 40 నాటికల్ మైళ్ల దూరంలో ఇరాన్ నావికాదళ నౌక IRIS దేనాపై జరిగిన సబ్ మెరైన్ దాడిలో 101 మంది గల్లంతయ్యారు 78 మంది గాయపడ్డారు. సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నౌక నుండి సమాచారం అందడంతో శ్రీలంక నౌకాదళం సహాయక చర్యలు చేపట్టింది.

NSD

**DR S JAISHANKAR**

మయన్మార్ తమ 'నైబర్‌హుడ్ ఫస్ట్', 'యాక్ట్ ఈస్ట్' 'మహాసాగర్' విధానాల్లో కీలకమని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. సర్సోటేక్మాన్ సాహిత్య కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, ఈ కేంద్రం మయన్మార్ శాస్త్రీయ జానపద సాహిత్య పరిరక్షణకు అధ్యయనానికి తోడ్పడుతుందని, ఇది ఇరు దేశాల సన్నిహిత సంబంధాలకు చిహ్నమని తెలియజేశారు.

NSD

**FINLAND ALEXANDER STUBB**

ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటన ద్వారా భారత్-ఫిన్లాండ్ వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు స్వాగతం పలుకుతూ, ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాలను కొత్త శిఖరాలకు చేరుస్తుందని అన్నారు. ఇద్దరు నాయకులు రేపు చర్చలు జరపనున్నారు. రేపు జరగనున్న రైసినా డైలాగ్ 2026లో స్టబ్ కీలక ప్రసంగం చేయనున్నారు.

NSD

**IMD-DAY**:

జమ్మూ కాశ్మీర్ లడఖ్‌లలో రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. గుజరాత్, కొంకణ్ గోవాలో ఈ నెల 6 వరకు వేడి తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. వాయువ్య భారత్‌లో ఉష్ణోగ్రతలు 4 నుండి 6 డిగ్రీలు పెరిగే అవకాశం ఉండగా, మధ్య భారత్‌లో 2 నుండి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరగవచ్చు. రేపు, ఎల్లుండి తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. నిన్న ఉత్తర

ఒడిశా నుంచి విదర్భ ప్రాంతం వరకు కొనసాగిన ద్రోణి క్రమేపీ బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

NSD

రాజ్యసభ సభ్యులు:

తెలంగాణ నుంచి ఎన్నికలు జరుగుతున్న రెండు రాజ్యసభ స్థానాల భర్తీ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ నేతలతో నేరుగా చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లారు. ఇప్పటికే ఒక స్థానాన్ని అధిష్టానం ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించగా, ఆయన రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇక రెండో స్థానం కోసం పోటీ నెలకొంది. దీనిపై ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో చర్చల అనంతరం అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

desk

**'ఎక్సర్‌సైజ్ తాస శక్తి':**

సికింద్రాబాద్ లోని మిలిటరీ స్టేషన్‌లో 'ఎక్సర్‌సైజ్ తాస శక్తి' పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా ప్రధాన కార్యాలయం నిన్న బహుళ-సంస్థల భద్రతా చర్చాగోష్టిని నిర్వహించింది. భారత వాయుసేన, నౌకాదళం, తెలంగాణ రాష్ట్ర పోలీసు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం, జాతీయ భద్రతా గార్డులు, భారతీయ రైల్వే, రైల్వే రక్షణ దళం, ప్రభుత్వ రైల్వే పోలీసు విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ... భద్రత విషయంలో బహుళ సంస్థల సహకారం ముఖ్యమని చెప్పారు. ఆధునిక భద్రతా ముప్పుల సంక్లిష్టతలకు అన్ని ఏజెన్సీలు ఐక్యంగా ప్రతిస్పందించాల్సిన అవసరం ఉందని, ఈ చర్చావేదిక ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక ముందడుగు ఆయన చెప్పారు.

desk

**MAHA-ACCIDENT**:

మహారాష్ట్రలోని ముంబైలో గల చెంబూర్ ప్రాంతం, సుభాష్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. నిర్మాణ స్థలంలో తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకు గాను కాంట్రాక్టరుపై ఎఫ్.ఐ.ఆర్ (FIR) నమోదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

**NSD**

**CRUDE OIL**:

పశ్చిమ ఆసియాలో యుద్ధం ఐదవ రోజుకు చేరుకోవడంతో, చమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడవచ్చనే భయాల మధ్య ఈరోజు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. తాజా నివేదికల ప్రకారం, బ్రెంట్ క్రూడ్ ధర ఒకటిన్నర శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 82 అమెరికన్ డాలర్ల 65 సెంట్ల వద్ద ట్రేడవుతోంది. అలాగే డబ్ల్యూటీఐ (WTI) క్రూడ్ ధర 0.8 శాతం పెరిగి బ్యారెల్‌కు 75 అమెరికన్ డాలర్ల 16 సెంట్ల వద్ద కొనసాగుతోంది.

**NSD**

T- **20 WORLD CUP SEMI FINAL:**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మొదటి సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికా న్యూజిలాండ్ తలపడుతున్నాయి. కడపడి వార్తలు అందేసమానికి న్యూజీలాండ్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. రేపు ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్ ఇంగ్లాండ్ మధ్య రెండో సెమీఫైనల్ జరగనుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతుంది.

**NSD**

**ALL ENGLAND BADMINTON**

ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి చిరాగ్ శెట్టి ఈరోజు మలేషియా జోడీ Kang Khai Xing Aaron Tai తో తమ పోరును ప్రారంభించనున్నారు.

**NSD**

**REV-EVE.-WEST-ASIA-CONFLICT-(ROUND-UP)**

Conflict in West Asia has intensified as Israel carried out a series of strikes on the Basij and internal security command centers in Tehran. The Israel Defence Forces (IDF) said in a social media post that the targeted command centers were used by the Iranian regime to maintain control throughout Iran. The IDF also struck the regime's missile launchers and other systems. Meanwhile, Iranian state television reported today mourning ceremony for Khamenei had been postponed and would be held later. The US-based Human Rights Activists News Agency (HRANA) has said that 1,097 civilians have been reported killed in Iran since 28th of February. The Israeli Air Force has informed that it again began attacking Hezbollah's infrastructure in Beirut.

On the other hand, the commander of United States Central Command, Admiral Brad Cooper, has said that the US will not stop, and that Iran's ability to hit back is declining rapidly. Meanwhile, United Kingdom and France are deploying warship and air defence assets in Cyprus after it was attacked during the ongoing conflict between Iran and joint US-Israeli forces in West Asia.

The Director General of the International Atomic Energy Agency (IAEA), Rafael Mariano Grossi, has said that there has been no evidence of Iran building a nuclear bomb. Back home, in view of the current situation in West Asia and the Gulf region, External Affairs Ministry has set up a Control Room. The Control Room can be contacted from 9 am to 9 pm at 1800118797 (Toll Free no.), or via 011-2301 2113, 011-2301 4104

In addition, Indian embassies in the conflict region have set up 24x7 emergency helplines to assist in coordinating safety measures and potential evacuations.

**<><><>**

At least 101 people are missing and 78 have been injured following a suspected submarine attack on an Iranian naval vessel off Sri Lanka's southern coast. Wire agencies cited sources in the Sri Lankan Navy, adding that Navy vessels were dispatched after a distress call was received from the Iranian frigate IRIS Dena, which reported technical difficulties about 40 nautical miles off the coast of Galle.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar today said that Myanmar lies at the confluence of India's three key foreign policy priorities which are Neighbourhood First, Act East, and MAHASAGAR including the Indo-Pacific. On the occasion of inauguration of the Sarsobeikman Literary Centre Building, Dr Jaishankar said that the centre is a symbol of India's close bilateral ties. The Minister said that the Sarsobeikman Centre will support the conservation and study of classical and folk literatures of Myanmar. He added that the centre will also make Myanmar's heritage accessible to the newer generations and to wider audiences.

**<><><>**

President of Finland Alexander Stubb arrived in New Delhi this morning on a state visit to India. Upon his arrival in New Delhi, Mr Stubb in a social media post said that his visit will further strengthen the relations between Finland and India including in the area

of trade. Welcoming President of Finland to India, Prime Minister Narendra Modi said that his visit will take India-Finland relations to new heights. Mr Modi added that he eagerly look forward to their meeting tomorrow and President's Stubb's keynote address at the Raisina Dialogue 2026.

**<><><>**

In ICC Men's T20 World Cup, South Africa will take on New Zealand in the first semifinal clash at Eden Gardens in Kolkata today. The match will begin at 7 this evening.

India will face England in the second semifinal match at the Wankhede Stadium in Mumbai tomorrow. The winners of both these matches will face each other in the finals on the 8th of March at the Narendra Modi Stadium in Ahmedabad.

**<><><>**

On day two of 2026 All England Badminton Championships, the star Indian Men's pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty is set to start its campaign against Malaysian duo Kang Khai Xing and Aaron Tai in Birmingham today.